# రేణిగుంట పట్టణంలో వర్ష ప్రభావిత ప్రాంతాలు పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



రేణిగుంట, అక్టోబర్ 24,
గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్

రేణిగుంట పట్టణంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ పరిస్థితిని శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక అధికారులతో కలిసి వర్షపు నీరు చేరిన కాలనీలు, వీధులను సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా, నీటి పారుదల సక్రమంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, సౌకర్యాలు దృష్టిలో ఉంచుకుని వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు, మున్సిపల్ సిబ్బందికి సూచించారు.

# విశాలాక్షి అక్కకి ప్రత్యేక శుభాకాంక్షలు

**– బిజెపి యువ నాయకుడు చందు రాయల్**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నూతనంగా ధర్మకర్తల పాలకమండలి ఏర్పాటు సందర్భంగా, అందులో సభ్యురాలుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులైన కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షి ఈ శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ఆలయ ఈవో బాపిరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంలో శ్రీకాళహస్తి పట్టణ బిజెపి యువ నాయకుడు చందు రాయల్, విశాలాక్షి ని శాలువాతో సత్కరించి గౌరవంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి విశాలాక్షి అక్క విశేషంగా కృషి చేస్తుందని, భక్తుల సేవలో ఎల్లప్పుడూ ముందుండే కుటుంబమని ఆకాంక్షిస్తూ చందు రాయల్ శుభాకాంక్షలు తెలిపారు. విశాలాక్షి అక్క నియామకం బిజెపి నాయకులకు గర్వకారణమని కొనియాడారు.

# ఈశ్వరయ్య కాలనీలో గిరిజనులకు కూరగాయలు బ్రెడ్లు, బిస్కెట్స్ పంపిణీ

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తిలో గత నాలుగు రోజులుగా ఎడతెరిప లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇళ్లల్లోకి వర్షపు నీరు రావడం తో ఎటువంటి పనులు లేక ఇళ్లకే పరిమితమైన 25 కుటుంబాల గిరిజనులకు రెండవ వార్డు కేఎం పల్లికి చెందిన దొడ్ల మునిరాజా దాతృత్వంతో సిపిఐ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని వైష్ణవి కోనేరు ప్రక్కన ఉన్న ఈశ్వరయ్య గిరిజన కాలనీ వాసులకు 50 కేజీలు కూరగాయలు పిల్లలకు బ్రెడ్లు, బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రొడ్డ గోపి, పాడేటి రవి పట్టణ నాయకులు జనార్ధన్, మునిరాజా మహిళా సంఘం నాయకులకు మునెమ్మ, గంగమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం

**– సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, అక్టోబర్ 24, గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎంపికైన జీ. గోపినాధ్, వి. గుర్రప్ప శెట్టి, డీ. లక్ష్మమ్మ ఈరోజు ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈఓ బాపిరెడ్డి, కోలా ఆనంద్,విజయ్ కుమార్ నాయుడు,నరసింహ యాదవ్ సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ ప్రతిష్ఠతను కాపాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం విలువైన సూచనలు, సలహాలు అందించాలని ఆయన సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధర్మకర్తల మండలి సమర్థవంతంగా పనిచేస్తే శ్రీకాళహస్తి ఆలయం మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని పేర్కొన్నారు

# ధర్మకర్తల మండలి సభ్యుడిగా ఎంపికైన జీ. గోపీనాథ్‌కి శుభాకాంక్షలు తెలిపిన గిరిబాబు నాయుడు

**శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అభివృద్ధికి కొత్త సభ్యులు కృషి చేయాలన్న ఆశాభావం**

శ్రీకాళహస్తి, అక్టోబర్ 24, గాయత్రి వార్తలు :
రిపోర్టర్: రంజిత్



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా జీ. గోపీనాథ్ నియమితులైన సందర్భంగా గిరిబాబు నాయుడు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గిరిబాబు నాయుడు మాట్లాడుతూ, శ్రీకాళహస్తి ఆలయం ప్రతిష్ఠకు మరింత వన్నె తెచ్చే విధంగా కొత్తగా నియమితులైన ధర్మకర్తల మండలి సభ్యులు కృషి చేయాలని ఆకాంక్షించారు. దేవస్థానం సేవా కార్యక్రమాలు మరింత పారదర్శకంగా సాగేందుకు ప్రతి సభ్యుడు సమర్పణభావంతో పనిచేయాలని ఆయన అభిలషించారు జీ. గోపీనాథ్ ఈ శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో చెంచయ్య, వాసు నాయుడు , శివ, చంద్రయ్య నాయుడు, అరుల్, చంద్ర, మని, రమేష్ నాయుడు పాల్గొన్నారు

# రాజీవ్ నగర్ డ్రైవ్ తో నకిలీ పట్టాలకు చెక్ సమగ్ర విచారణకు ఎమ్మెల్యే బొజ్జల శ్రీకారం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24, గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్



రాజీవ్ నగర్ లో నకిలీ పట్టాలపై సమగ్ర విచారణ చేయనున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహం లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్ లో నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు రాజీవ్ నగర్ డ్రైవ్ పేరిట అధికారులతో రాజీవ్ నగర్ నందు గతంలో ఇచ్చిన పట్టాలను విచారణ చేయుటకు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి తాను ప్రతిరోజు ఒక గంట పాల్గొంటానని గతంలో ఒరిజినల్ పట్టాలు ఉన్న పట్టాదారులు వారి ఒరిజినల్ పట్టాలతో పాటు ఆధార్ కార్డు తీసుకొని రాజీవ్ నగర్ డ్రైవ్ ఏర్పాటు చేసిన ప్రదేశానికి రావలసిందిగా కోరారు .ఈ డ్రైవ్ కార్యక్రమంలో ఆర్డిఓ.. ఎమ్మార్వోలు, వీఆర్వోలు, పాల్గొంటారని, రాజీవ్ నగర్ లోని ఒరిజినల్ పట్టాదారులు తమ పట్టాలను అధికారులకు చూపిస్తే వారి వారి స్థలాలను ఈ కేవైసీ ద్వారా నమోదు చేపిస్తామని తెలియజేశారు.ఎవరైనా పట్టాలు తీసుకురానీయడల వారి స్థలాలను రద్దుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేసే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు వారి వారి పట్టాలని తీసుకుని వచ్చి ఈ కేవైసీ చేయించుకుని. వారి వారి స్థలాలను భద్రపరుచుకోవాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు.

# గర్భిణీ స్త్రీ కి సకాలంలో ఏబి నెగిటివ్ రక్తాన్ని అందజేసిన కానిస్టేబుల్..

**– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

గాయత్రి వార్తలు:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మానస గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి సకాలంలో ఏపీ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఏబీ నెగిటివ్ రక్తం చాలా తక్కువ మందిలో మాత్రమే ఉంటుందని ఈ రక్తం కావలసి వచ్చినప్పుడు సకాలంలో దొరకక ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గర్భిణీ స్త్రీ ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు వచ్చిన కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు అభినందనలు తెలియజేశారు.రక్త దాతలు మానవత్వానికి ప్రతీకలని ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ఎంతోమంది రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు.

# ఆలయానికి 50వేల రూపాయలు అందజేసిన కౌసల్య ఫౌండేషన్..

గాయత్రి వార్తలు:



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని పెద్దమ్మ గుడి వద్ద ఆగస్టు 27 నాడు అకాల వర్షానికి నష్టమైన గుడి పరిసరాలను పర్యవేక్షించి, భక్తులు, పెద్ద మనుషుల అభ్యర్థన మేరకు కౌసల్యా దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధిపతి పెద్దబచ్చగారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి దేవాలయానికి 50 వేల రూపాయలతో మొరం వేయించి మరమ్మత్తుల పనులు మొదలుపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనను అభినందించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో వరల్డ్ పోలియో డే..

గాయత్రి వార్తలు:



రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు వరల్డ్ పోలియో డేని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రవితేజ, గెస్ట్ ఆఫ్ హానర్ గా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, స్పెషల్ గెస్ట్ గా రోటరీ రీజనల్ ఫెసిలిటేటర్ రంజిత్ సింగ్ విచ్చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అతిధులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకి పోలియో టీకాలు వేయించాలని ఈ పోలియో వల్ల చిన్నపిల్లలకి ఎన్నో ప్రమాదాలు వాటిల్లుతాయని పేర్కొన్నారు అక్టోబర్ 24 వరల్డ్ పోలియో డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో వి.ఆర్.కె. కాలేజ్ విద్యార్థులతో ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ పోలియో వ్యాధి నిర్మూలించడంలో రోటరీ పాత్ర ఎంతో ఉందని 2014లో భారతదేశ%శీ% పోలియో రహిత దేశంగా నిలిచిందని పేర్కొన్నారు కావున ప్రజలంతా ఈ పోలియో గురించి అవగాహన పెంచుకొని చిన్నపిల్లలని సంరక్షించాలని పేర్కొన్నారు.తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పోలియోపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది దానిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి,రంజిత్ సింగ్,రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ప్రెసిడెంట్ శంకర్, ట్రెజరర్ రమణ, మరియు రొటేరియన్స్ సత్యం, రాజనర్సింహారెడ్డి, సుధాకర్,కాశినాథం,నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి ఎస్సై ఉమా సాగర్



గాయత్రి వార్తలు:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల జిల్లా వెలుగటూరు మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలోని పోలీసులు జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ముందుగా పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కి సంబంధించిన వివరాలు ఎస్ హెచ్ ఓ కు సంబంధించిన వివరాలు బెల్ ఆఫ్ ఆర్మ్స్ విహెచ్ఎఫ్ సెట్ ఎఫ్ఐఆర్ గురించి డయల్ 100 గురించి సైబర్ మోసాల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ వివరించారు అనంతరం ఎస్సై ఉమా సాగర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువుల పట్ల క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మంచి భవిష్యత్తు కోసం ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగంలో స్థిరపడాలని కోరుకుంటున్నాట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ జిల్లా నందిగామ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

గాయత్రి వార్తల్ న్యూస్ నందిగామ

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా ఏ. సి పి.తిలక్ సూచనలు సలహాల మేరకు నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రోజున సి.ఐ. నాయుడు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విధ్యార్థి నీ విధ్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో జరిగే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది జైలు సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు గన్ కమాండ్ కంట్రోలింగ్ వ్యవస్థ తదితర వాటి పనితీరు విషయాలను పోలీసులు విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ సూర్య ఇతర పోలీసు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ : దద్దాల నారాయణ

**కనిగిరి గాయత్రి వార్తలు:**
కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టనున్న ర్యాలీ కి సంబంధించిన వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం" పోస్టర్ ను నియోజకవర్గ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వైయస్సార్సీపీ పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు అప్పజెబుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, మాజీ సీఎం వైయస్ జగన్ నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలనే డిమాండ్ పై ప్రజల్లోనూ చైతన్యం తీసుకురావాలని కోటి సంతకాలు సేకరణకు వైయస్సార్సీపీ సంకల్పించిందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా భవిష్యత్తు తరాలు ఏవిధంగా నష్టపోతున్నాయో ప్రజలకు తెలియజేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కనిగిరి నియోజకవర్గం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది అన్నారు. అన్ని గ్రామాల్లో త్వరితగతిన కోటి సంతకాల సేకరణ పూర్తి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. అదేవిధంగా ఈనెల 28న కనిగిరిలో జరిగే 'ప్రజా ఉద్యమం ర్యాలీ,లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్



అబ్దుల్ గఫార్, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఓకే రెడ్డి, కటికల వెంకటరత్నం గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి,తమ్మనేని సుజాత,అయిమల్ల నాగమణి,యర్రబెల్లి దేవరాజు,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి,బత్తుల మాలి,దరిశి ఫణి కుమార్, పలుకూరి భాస్కర్,మూలే మాల కొండారెడ్డి, ఇండ్ల భాను, రాచూటీ సుస్మిత, షేక్ షకీలా, మద్దిశెట్టి భారతి, లక్ష్మి, మీనిగ రాధ,దేవర వెంకటేశ్వర్లు,బాపట్ల కొండలరావు, సూరసాని చంద్రశేఖర్ రెడ్డి,భూమిరెడ్డి కొండారెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,యర్రబెల్లి సౌరి, పైడాల మోహన్ రెడ్డి,గుదే రమణయ్య చౌదరి, గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, సైకం ఏడుకొండలు రెడ్డి, షేక్ ఖాదర్ జిలాని,గంగవరపు జైపాల్ ,పోతిరెడ్డి రమణారెడ్డి,యహోషువ, తిండి రాజా తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోనను సందర్శించిన ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి

### వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు భక్తులు భైరవకోనకు వెళ్లవద్దు : ఆర్డీవో కేశవ్ వర్ధన్ రెడ్డి

**చంద్రశేఖరపురం : గాయత్రి వార్తలు:**



ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన భైరవకోనలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాటర్ ఫాల్స్( జలపాతం) ఉదృతంగా ప్రవహిస్తుందని దీంతో భైరవకోనకు వెళ్లే దారిలో కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని కావున భైరవకోన వచ్చే భక్తులు పర్యాటకులు భారీ వర్షాలు తగ్గేవరకు భైరవకోనకు రావద్దని ఆర్డిఓ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కేశవర్ధన్ రెడ్డి సూచించారు బంగాళాఖాతంలోని అల్పపీడనం కారణంగా గత మూడు రోజుల నుంచి కురుస్తున్న నేపథ్యంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో ఉన్న తహసిల్దారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కేశవదన్ రెడ్డి అధికారులకు జారీ చేయడం జరిగింది. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షతంగా ఉండే ప్రాంతాలకు తరలించే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశాలు ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు వర్షపాతం నమోదు వివరాలను తెలియజేయాలని ఆయన సూచించారు.

# పంటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి : ఇంచార్జి ధనలక్ష్మి

**మద్రిపూడి : గాయత్రి వార్తలు:**
మండలంలోని దర్మవరం, సన్నమూరు గ్రామాల్లో ఉద్యాన పంటలు అయిన మిరప, బొప్పాయి, మరియు కూరగాయల ను పరిశీలించడం జరిగింది.
ప్రస్తుతం కురుస్తున్న వర్షాల లో పొలంలోని నీలువ నీటిని ఎప్పటికప్పుడు పొలంలో నుంచి బయటికి పంపించే ఏర్పాట్లు చేయవలెను. ఉరకెత్తిన మిరప పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికీ 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణన్ని వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి. మొక్కలు వడ బడి



తలలు వాల్చినట్లయితే లీటరు నీటికీ 5 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం పిచికారి చేయాలి. ఇనుపదాతు లోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనబడితే 10 లీటర్ల నీటికీ 50 గ్రాముల అన్నబెది తో పాటు ఒక నిమ్మ చెక్క రసం కలిపి పిచికారి చేయాలి. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదల్లో చుట్టూ మట్టిని ఎగాదోయాలి అని తెలియజేయడం జరిగినది. అలాగే బొప్పాయి లో అధిక వర్షాల వలన మొక్కలు పసుపు రంగులోకి మారడం మరియు కాండం కుళ్ళి వంటి లక్షణాలు ఉన్నట్లు అయితే రెడోమిల్ 2 గ్రాములు లీటరు నీటికీ లేదా ఎలైట్ 2 గ్రాములు లీటరు నీటికీ కలిపి మొక్క మొదల్లో పోయాలి. అలాగే కూరగాయలు పంటల్లో అధిక వర్షాల ప్రభావం వలన మొలక శాతం తగ్గడం, విత్తనం కుళ్ళి పోవడం, వేర్లు కుళ్ళి పోవడం, నీటిలో మునిగిన ఆకులు, మొక్కలు కుళ్ళి పోవడం, కలుపు బెడద ఎక్కువ అవడం జరుగుతుంది. కూరగాయల్లో యాజమాన్యం పద్ధతులు కూరగాయల్లో పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలి. బోదేల పై లేదా బెడ్లపై నాటుకోవాలి. వర్షాలు ఆగిన వెంటనే19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాల ను పంట పై పిచికారి చేయాలి. అని ఉద్యాన అధికారిని ఇంచార్జి ధనలక్ష్మి తెలియజేశారు.

# వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు భక్తులు భైరవకోన కు వెళ్లవద్దు

### - పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్

**పామూరు : గాయత్రి వార్తలు:**



ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన భైరవకోనలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాటర్ ఫాల్స్( జలపాతం) ఉదృతంగా ప్రవహిస్తుందని దీంతో భైరవకోనకు వెళ్లే దారిలో కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని కావున భైరవకోన వచ్చే భక్తులు పర్యాటకులు భారీ వర్షాలు తగ్గేవరకు భైరవకోనకు రావద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ సూచించారు బంగాళాఖాతంలోని అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి పామూరు సర్కిల్ పరిధిలోని వెలిగండ్ల సిఎస్పురం పామూరు మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని కావున సర్కిల్లో పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అదేవిధంగా వాగులు వంకలు పొంగి ప్రవించే ప్రమాదం ఉందని కావున ప్రజలు చిన్నపిల్లలు విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని సీఐ కోరారు అదేవిధంగా వాగులు వంకలు ఉదృతంగా ప్రవహించే ప్రమాదం ఉందని సిఐ ఎం భీమా నాయక్ అన్నారు కావున ప్రజలు భారీ వర్షాలు తగ్గేవరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# సజ్జ పంటను పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు జైలాద్దీన్







**కనిగిరి :గాయత్రి వార్తలు:**
అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో దాదాపుగా 3 వేల ఎకరాలు రైతులు సజ్జ పంటను వెయ్యగా అందులో 2,500 ఎకరాలలో సజ్జపంట తీవ్రంగా నష్టం వాటిల్లడం జరిగింది. ఆరుగాలాలు కష్టపడి పండించిన పంట అకాల వర్షం రైతన్నలను దెబ్బతీసింది. సజ్జ పంట కోసి పెట్టుకున్న తర్వాత తడిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వ్యవసాయ సంచాలకులు జైలుద్దీన్ మండలంలోని గుడిపాటి పల్లి, వెదలచెరువు, మోటుపల్లి, ఇమ్మడి చెరువు గ్రామాలలో సజ్జ రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించారు.

**సజ్జ పంటపై వ్యవసాయ సహాయ సంచాలకులు జైలాద్దీన్ వివరణ**

నియోజకవర్గ పరిధిలో సజ్జ పంట 3 వేల ఎకరాలు రైతులు సజ్జ పంటను సాగు చేశారని అందులో 2,500 ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని అంచిన వేయడం జరిగిందని నివేదికను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు. అంతేకాకుండా అకాల వర్షాలు కారణంగా పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని గట్లు తెంచి నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గ పరిధిలో మిగతా పంటలకు పెద్దగా నష్టం వాటిల్లలేదని ఆయన తెలియజేశారు

# లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఘాట్ రోడ్డుకు 4 కోట్లు మంజూరు



**మద్రిపూడి :గాయత్రి వార్తలు:**
మండలం లోని మద్రిపూడి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండపై కొలువైన శ్రీ వృధాలగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఘాట్ రోడ్డుకి నిర్మాణానికి 4కోట్లు రూపాయల లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి మంజూరు చేయించడం జరిగింది. నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన శైలిలో ముద్ర వేయబోతున్న మంత్రి డోల. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తున్నందుకు మంత్రికి డోల బాల వీరాంజనేయ స్వామికి మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కనిగిరి భూ సమస్యపై కలెక్టర్ కు ఫిర్యాదుచేసిన మక్కెన పెద్దన్న

- జిల్లాకు చేరిన కనిగిరి ఆన్ లైన్ భూ బాగోతం
- తమ భూమిని వేరే వాళ్ళు ఆన్ లైన్ చేసుకున్నారు
- కనిగిరి తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్న బాధితులు
- జిల్లా కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చెయ్యాలన్న శేషయ్య

**కనిగిరి గాయత్రి వార్తలు:**
కనిగిరి తహసీల్దార్ కార్యాలయంలోని కొందరి అధికారుల సహాయంతో తప్పుడు పద్ధతిలో తమ భూములు ఆన్లైన్ చేయించుకుని, మా భూములను మాకు దక్కకుండా కొందరు కాజేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని , అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన వారిని అందుకు తోడ్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కనిగిరి మండలం చల్లగిరిగల గ్రామానికి చెందిన మక్కెన సుజాత భర్త పెద్దన్న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వివరాలలోనికి వెళ్ళితే కనిగిరి రెవెన్యూ కార్యాలయం అక్రమాలకు అడ్డగా మారింది. పైసలిస్తే హక్కులేకున్నా అడ్డగోలుగా ఆన్లైన్ చేయడం ఒక అలవాటుగా మారింది. నష్టపోయిన బాధితులను పట్టించుకునే దిక్కే ఉండరు. ఉదాహరణకు మక్కెన సుజాత భర్త పెద్దన్నది కనిగిరి మండలం చల్లగిరిగల గ్రామం. వీరికి చదువు లేదు. రోజువారి కూలి వీరికి జీవనాధారం. పెద్దల ద్వారా సంక్రమించిన మరియు కొనుగోలు చేసిన ఆస్తి చల్లగిరిగల రెవెన్యూలో 14 ఎకరాల 80 సెంట్లు భూమి ఉంది. వీరికి ఖాతా నెంబర్ 429లో ఎ 5.98 సెంట్లు ఆన్లైన్ అయినది. ఇంకను సర్వే నెంబర్ 10లో 8.09 సెంట్లు ఆన్లైన్ కాలేదు. దానిని ఆన్ లైన్ చేయించుకోవడానికి కాళ్లరిగేలా తిరిగిన రెవిన్యూ అధికారులు పట్టించుకున్న నాదుడేలేడు. ఇటీవల కాలంలో ఆ గ్రామంలోని పచ్చవ వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య మరియు ఇతని కుమార్తె గుదే సునీత వీరు మక్కెన పెద్దన్న సుజాత భూమిని కాజేసేందుకు రెవెన్యూ వారి సహకారంతో అడ్డదారులు తొక్కుతున్నారనిబాధితులు తెలిపారు. జిల్లా అధికారులు లోతైన విచారణ జరిపి భూ సంబంధమైన అక్రమాలకు పాల్పడిన వారిపైన , అందుకు తోడ్పడిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు మక్కెన పెద్దన్న భార్య మక్కెన సుజాత కోరుతున్నారు.

**బాధితులకు న్యాయం చెయ్యాలి**

భూ బాధితులైన మక్కెన పెద్దన్న కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్పందించి



న్యాయం చెయ్యాలని జిల్లా మాజీ సిపిఎం నాయకులు పీవి శేషయ్య జిల్లా అధికారులను కోరారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలో రెవిన్యూ అధికారుల అండదండలతో భూమి అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

# డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

**టంగుటూరు : గాయత్రి వార్తలు:**



మండలంలోని వేస్ట్ కాలనీలో అంతర్గ రోడ్లు నీళ్ల ఉండడంతో ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందికరంగా మారుతుందని సిపిఐ నాయకులు డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. రోడ్డుపై ఉన్న నీళ్లను మోటార్లు సహాయంతో తొలగించి మట్టి దిబ్బలను జెసిపి కార్యంతో కూడా తొలగించాలని డిప్యూటీ తాసిల్దారుని కోరడం జరిగింది